'చల్లపల్లి'లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ ఇసుకపట్ల జయమణి అధ్యక్షతన నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ జయమణి ప్రారంభించారు. శిబిరంలో వైద్యాధికారి బి.లోవసుధ ఆధ్వర్యంలో వైద్యులు చంద్రశేఖర్, సోహైల్‌లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీకురుమిల్లి సత్యనారాయణ, దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు, ఆరోగ్య విస్తరణాధికారి విప్పర్తి వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావు, పి హెచ్ సి సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలుచేస్తున్న డాక్టర్లు

ఆసక్తికరంగా 'రాజోలు' రాజకీయం

- వైసిపిలో ముక్కోణపు పోటీ
- ఎవరికి వారు సీటు మాదే అంటు ధీమా
- రాజోలు వైసిపి టిక్కెట్ రాపాకకి దక్కేనా?
- తెరపైకి శైలజా, ప్రసన్న కుమారి పేర్లు
- అధిష్టానం నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

రాపాక వరప్రసాదరావు

బళ్ల ప్రసన్నకుమారి

మాట్టా శైలజ

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు వైసిపిలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. కొద్దిరోజులుగా నియోజకవర్గాల్లో మార్పులు, చేర్పులు చేస్తున్న అధిష్టానం రాజోలు సీటుపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. 2019 ఎన్నికల్లో జనసేన నుంచి పోటీచేసి గెలిచిన రాపాక వరప్రసాద రావు, వైసిపి కండువా కప్పుకోకుండానే ఆ పార్టీ టిక్కెట్ ఆయనకే ఇచ్చినట్లు, పోటీ చేయడం ఖాయమని వైసిపి కేడర్ ధీమాతో ఉంది. రాపాకకు తప్ప మరొకరికి అవకాశం ఉండదనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో రాజోలు ఓ ఆసక్తికర పరిణామం జరిగింది. నియోజకవర్గంలో తెరపైకి కొత్త పేర్లు వచ్చాయి. రాజోలు జెడ్‌పిటిసి సభ్యురాలు, మాజీ వైసిపి ఇన్‌ఛార్జి మట్టా శైలజ, మలికిపురం జెడ్‌పిటిసి సభ్యురాలు బళ్ల ప్రసన్న కుమారి తమకే సీటు కాలాంటూ అధిష్ఠానం దష్టిలో పడ్డారు.

రాజోలు నియోజకవర్గం గతంలో

టిడిపికి కంచుకోట

రాజోలు నియోజకవర్గం టిడిపికి కంచుకోట. టిడిపి ఆవిర్భావం నుంచి రాజోలు నియోజకవర్గంలో 9 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా 5 సార్లు గెలిచింది. 2004, 2009లో కాంగ్రెస్, 2014లో టిడిపి 2019లో జనసేన గెలిచింది. 2009 కాంగ్రెస్, 2019 జనసేన పార్టీల నుంచి రెండు సార్లు గెలిచిన ప్రస్తుత ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు 2024 ఎన్నికలపై గురిపెట్టారు.. అయితే కొద్దిరోజులుగా వైసిపి అధిష్టానం నియోజకవర్గాలవారీగా సమన్వయకర్తల్ని మార్చే పనిలో ఉంది. ఈ క్రమంలో రాజోలు టిక్కెట్ ఎవరిదనేది తేల్చలేదు.. ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.. ఈ క్రమంలో కొత్తగా రాజోలు, మలికిపురం జెడ్‌పిటిసి సభ్యులు మట్టా శైలజా, బళ్ల ప్రసన్న కునారి పేర్లు తెరపైకి వచ్చాయి. మరి రాజోలు సీటుపై వైసిపి అధిష్టానం ఏం తెలుస్తోందనేది చూడాలి.



రాజోలు నియోజకవర్గం

వైసిపిలో ముగ్గురు మధ్య పోటీ

వచ్చే ఎన్నికల్లో రాజోలు టిక్కెట్ తనదేనని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ అధిష్ఠానం మాత్రం హామీ ఇచ్చిన దాఖలాలు లేవని తెలుస్తోంది. ఇక మాజీ ఇన్చార్జి మట్టా శైలజా తో పాటు మలికిపురం జెడ్‌పిటిసి సభ్యురాలు ప్రసన్న వైసిపి టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి రాజోలు అసెంబ్లీ స్థానం నుంచి గత ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసి, ఎంఎల్‌ఎగా గెలుపొందిన రాపాక వరప్రసాదరావు గెలిచిన సంవత్సరం నుంచి వైసిపి పార్టీకి విధేయనిగా ఉంటు పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ వైసిపి కీలక నేతగా ఉన్నారు. కానీ పార్టీలోని కొంతమంది నాయకులు ఆయనకి సహయ నిరాకరణ చేయడం మొదలు పెట్టారు. ఇందులో పలువురు మండలస్థాయి నేతలు కూడా ఉన్నారు.అమలాపురం ఎంపి చింత అనురాధ కూడా తెరవెనుక టికెట్ కోసం సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. రాజోలులో వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉండడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడ ఆ పార్టీ గెలుస్తుందన్న ధీమాతో ఉన్న వైసిపి నాయకులు, ఆ పార్టీ టిక్కెట్ ఆశిస్తోన్న ఆశావాహుల మధ్య గట్టి పోటీ తప్పడం లేదు.

అమలాపురం ఎంపీ టిక్కెట్‌కు

సముచితంగా లేని రాపాక

జనసేన తరపున గెలిచిన ఏకైక ఎంఎల్‌ఎగా రికార్డు సష్టించిన రాపాక ప్రసాదరావు రాజోలు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచారు. ఆ తరువాత వెంటనే వైసిపికి మద్దతు పలికి అధికార పార్టీతో నాలుగున్నరేళ్ల పాటు కలసి నడిచారు. ఇక రాపాకకు వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసిపి టిక్కెట్ ఖాయమని రాజోలు నుంచి ఎంఎల్‌ఎగా పోటీ చేస్తారని అనుచరులు భావించారు. గత కొద్ది రోజులుగా ఎంఎల్‌ఎలను స్థాన చలనంతో పాటు కొందరికి ఎంపీ అభ్యర్థులుగా మరి కొందరికి మరో సీటు చూపిస్తూ వైసిపి వస్తోంది. ఇంకొందరికి మాత్రం ప్రభుత్వం వస్తే చాన్స్ ఇస్తామని చెబుతోంది. ఇలా షఫలింగ్ చేస్తున్న క్రమంలో రాపాకకు కూడా ఒక విషయం అర్థమయ్యేలా వైసిపి హై కమాండ్ చెప్పింది అని అంటున్నారు. అదేంటి అంటే వచ్చే ఎన్నికల్లో అమలాపురం ఎంపి సీటు నుంచి ఆయన్ని పోటీ చేయించడానికి పార్టీ ఆలోచన చేస్తోందట. సిఎం జగన్ కోసం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద తమ ఎంఎల్‌ఎ అభ్యర్థిత్వానికి ఖరారు చేసుకోవడం కోసం చాలా మంది క్యూ కడుతూ వస్తున్నారు.అలా రాపాక కూడా వెళ్ళిన నేపధ్యంలో ఆయనకు ఎంపీ టికెట్ కన్ ఫర్మ్ చేస్తారని తెలిసింది అంటున్నారు. అమలాపురం ఎంపీ టిక్కెట్ ఇచ్చి రాపాకను పార్లమెంట్ ఎన్నికలకు పంపాలనే యోచనలో జగన్ ఉన్నట్లు సమాచారం. దీంతో రాపాకకు వైసిపి సిట్టింగ్ రాజోలు ఎంఎల్‌ఏ టిక్కెట్ ఇవ్వబోదని తేల్చినట్లు అయింది అంటున్నారు. ఇదిలా ఉంటే గడచిన సార్వత్రిక ఎన్నికల తర్వాత నుంచి వైసిపితో సన్నిహితంగా మెలుగుతున్నప్పటికీ రాపాక అధికారికంగా పార్టీలో చేరకపోవడంతో సాంకేతికంగా ఇప్పటికీ జనసేన ఎంఎల్‌ఎగానే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో తనకు ఎంఎల్‌ఎ టిక్కెట్ నిరాకరించి అమలాపురం ఎంపీ టిక్కెట్టు కేటాయించాలని జగన్ నిజంగా నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. దీంతో రాపాక మన స్తాపం చెందుతున్నారని అంటున్నారు. వైసిపి అధినాయకత్వం నిర్ణయమే ఫైనల్ కాబట్టి రాపాక ఎంపీ అభ్యర్థిగా పోటీకి తయారుగా ఉండాలని అంటున్నారు. లేకపోతే ఆయన రాజకీయ జీవితమే ఇబ్బందులో పడుతుంది అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే రాజోలు వైసిపి అభ్యర్థి తనే అని ప్రచారం మెదలుపెట్టారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట

గ్రామాల్లో సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనకు జగన్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. గంగలకుర్రులో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించిన వెల్ నెస్ సెంటర్ భవనం, గంగలకుర్రు అగ్రహారంలో రూ.22.50 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం, ముక్కామల్లో రూ.47 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ, రైతు భరోసా కేంద్రం భవనాలను మంగళవారం ఎంఎల్‌ఎ ప్రారంభించారు. కె.పెదపూడి కుడిపూడివారిపాలెం లో ఒఎన్‌జిసి నిధులు రూ.8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సుపరిపాలన అందించే దిశగా సచివాలయ భవనాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహరం, ముక్కామల, కె.పెదపూడి సర్పంచ్ లు కాండ్రేగుల శ్రీనివాసరావు దొంగ నాగేశ్వరరావు, బండారు వెంకటలక్ష్మి, బీర శాంతికుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపిపి నేతల నాగరాజు, సొసైటీ ఛైర్ పర్సన్‌లు డి.సత్యమోహన్, వాసంశెట్టి రాంబాబు, ఎం.చంద్రశేఖర్, రాష్ట్ర ఐటి విభాగం కార్యదర్శి సూరిశెట్టి బాబి, ఎఎంసి వైస్ ఛైర్‌పర్సన్ నాగవరపు నాగరాజు, పేరిశ్రీను, మండల అధ్యక్షులు విత్తనాల శేఖర్, వాసంశెట్టి పెదబాబుతదితరులు పాల్గొన్నారు.

గంగలకుర్రులో వెల్నెస్ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పి.గన్నవరం ఎంఎల్‌ఎ చిట్టిబాబు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు అన్నారు మంగళవారం మాకనపాలెంలో నైయినాల శ్రీరంగనాధం ప్రకృతి వ్యవసాయక్షేత్రంలో ట్రయివాన్ జామ, కోకో, పోక తదితర అంతర పంటలు పరిశీలించారు. ఈదరాడ లో యెరుబండి లక్ష్మయ్య, భాస్కర నాగేశ్వరరావు ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. రైతులు ఎక్కువగా ప్రకృతి సేద్యం పై దృష్టి సారించాలన్నారు. ఈ ఉత్పత్తుల వినియోగం తో ఆరోగ్యవంతం గా జీవించ వచ్చాన్నరు ఆయన వెంట ఎఒ కె.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి బి.మదుల, విఎఎ ఎస్.రమ్య, శ్రీలక్ష్మి, దినేస్, ఈదరాడ కేడర్స్ కె.జానకి, సిహెచ్.రాధ, కె.పద్మ, జి.లెనిన్, కె.స్వాతి నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

మాకనపాలెంలో ప్రకృతి వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధి కారి బోసుబాబు

డిగ్రీ కళాశాల్లో నేషనల్ సైన్స్ డే

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్ ఎఫ్టెట్ ఆరోగ్య విభాగం దాని ఉపయోగం అంశం మీద జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా న్యూఢిల్లీ చెందిన నాఎక్స్ చీఫ్ సైంటిస్ట్ నేషనల్ ఫిజికల్ లేబలెటరీ డాక్టర్ భగవాన్ నారాయణ పాల్గొని మండపేట పరిసర ప్రాంతాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివరించారు. అనంతరం ఈ సైన్స్ వేడుకల్లో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కాలేజీ ఫిజిక్స్ విభాగపతి, డాక్టర్ కె శ్రీనివాసరావు, ఫిజిక్స్ లెక్చరర్ శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

'బోడసకుర్రును అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

బోడసకుర్రు గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరుతూ ఒఎన్‌జిసి అధికారులకు మంగళవారం సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ బోడసకుర్రు గ్రామం దేవర్లంకలో ఒఎన్‌జిసి సంస్థ తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ రూ.కోట్ల వ్యాపార లావాదేవీలు జరుపుకుంటున్నా తమ గ్రామ అభివద్ధి కి తోర్పటు అందించడం లేదని అన్నారు. తమ గ్రామాన్ని ఒఎన్‌జిపి దత్తత తీసుకుని సిఎస్ఆర్ నిధులు కేటాయించి రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం , వీధి దీపాలు, డ్రైయిన్స్, ఇతర మౌలిక వసతులు కల్పించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించి బోడసకుర్రు గ్రామాన్ని ఒన్‌జిసి దత్తత తీసుకోవాలని తీర్మానం చేశామన్నారు. గతంలో తమ గ్రామ అభివృద్ధికి ఒఎన్‌జిసి నిధులు కేటాయించి అభివద్ధి చేయాలని అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా ఒఎన్‌జిసి అధికారులు స్పందించాలన్నారు. కార్యక్రమంలో చింతాశ్రీనివాస్, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ముత్యాల బాబి, దొమ్మేటి బావన, మల్లిపూడి నవీన్, రోల్ల అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ యోజన'తో ఆర్థిక భద్రత

జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమలాపురం

చేతివత్తులు, కులవత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు కేంద్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల వారి ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం సౌజన్యంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన సెమినార్ అవగాహన సదస్సు కులవత్తుల వారు డ్వాక్రా సంఘాల సభ్యులతో నిర్వహించారు. డిఆర్ఒ మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా దోబి, నాయీ బ్రహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి, మోచి మొదలైప చేతి వృత్తుల వారికి సహ కారాన్ని అందిస్తామని తెలిపారు. అర్హులకు సర్టిఫికెట్, ఐడీ కార్డు, పారిశ్రామిక పనిముట్లు, ట్రైనింగ్ టూల్ కిట్ కొనుగోలుకు రూ.15 వేల సాయాన్ని అందిస్తారన్నారు. ఐదు శాతం వడ్డీకే రూ.3 లక్షల ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ రుణాలు రెండు విడతలుగా అందజేస్తా రని తెలిపారు. డిజిటల్ లావాదేవీ లపై ప్రతినెల రూ.100 ట్రాన్సా క్షన్కు రూపాయి చొప్పున ఇన్సెంట్ లభిస్తుందని చెప్పారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆధార్, మొబైల్ నంబర్, బ్యాంకు వివరాలను సమర్పించి ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రిజి స్ట్రేషన్ చార్జీలను కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ శివశంకర్ ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి వి.కృష్ణకుమారి, జిల్లా లీడ్ పాయింట్ మేనేజర్ కె.శ్యాంబా బు, స్థానిక పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్, ఎంఎస్ఎంఇ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమౌళి, సహాయ సంచాలకులు చంద్రమౌళి కుల , చేతి వృత్తిదారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ

ఎంఎల్‌ఎ ద్వారంపూడి వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యాఖ్యలను జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు దోమ ఆదినారాయణ, కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వి.యువజన సంఘం నాయకులు గోపి మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలోని లక్షలాది మత్స్య కారులను అవమాన పరిచే విధంగా ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ విలువలు మరచి రాజకీయ ప్రత్యర్థి అయిన కొండ బాబుని 'నీది అవినీతి జాతి' అని దూషించడం హేయమైనదన్నారు. జాతి పేరును రాజకీయ విమర్శలో వాడటం చంద్రశేఖర్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమన్నారు. తక్షణమే చంద్రశేఖర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వాలంటీర్లకు పురస్కారాల ప్రదానం

తాపేశ్వరరంలో వాలంటీర్ కు పురస్కారం అందిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

అత్యుత్తమ సేవలు అందించినందుకు జిల్లాలో పలుచోట్ల వాలంటీర్లకు పురస్కారాలను మంగళవారం ప్రదానం చేశారు.

మండపేట : ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటీర్లు సేవలు నిరూపమానమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం మండలంలోని తాపేశ్వరం అదితి ఫంక్షన్ హాల్ లో వాలంటీర్ల సేవలకు సేవా మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసిపి నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి నాయకులు కర్రి పాపారాయుడు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకు చేరవేస్తున్న వాలంటీర్లు ఆదర్శనీయులని సర్పంచ్ కుంచే బుల్లియ్య అన్నారు. ప్రభుత్వం వాలంటీర్లకు ప్రకటించిన సేవా మిత్ర పురస్కారాలను మంగళవారం గోపవరం సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుల్లియ్య వాలంటీర్లకు దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, సచివాలయ కన్వీనర్ కోరుకొండ కిరణ్, వైసిపి నాయకుడు కుంచే స్వామి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గోపవరం సచివాలయంలో వాలంటీర్లను సత్కరించిన సర్పంచ్ బుల్లియ్య

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలో మంగళవారం ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో రూ.25 లక్షల తో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని మరియు 15 లక్షల వ్యయం తో నిర్మించిన పాఠశాల అదనపు తరగతుల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ. కోటి 88 లక్షల వ్యయం తో చేపట్టే జల జీవన్ మిషన్ పనులకు భూమి పూజ చేశారు. చిన కొత్త లంక గ్రామంలో సుమారు రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.19 లక్షలతో చేపట్లనున్న జల జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. క్రాప చింతలపూడి గ్రామంలో రూ.28 లక్షల వ్యయంతో, ఠానే లంకలో రూ.96 లక్షలతో, అన్నంపల్లిలో రూ.22.80 లక్షలతో నిర్మించే జలజీవన్ పనులకు భూమి పూజ చేశారు. అలాగే గాడిలంకలో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, కర్రి వాని రేవు గ్రామంలో రూ.62.73 లక్షలతో నిర్మించిన మంచినీటిపథకాన్ని, చిన కొత్త లంక గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం మరియు కమ్యూనిటీ భవనాలను ఎంఎల్‌ఎ ప్రారంబించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రల సర్పంచ్‌లు, ఎంపిపి కోలా గంగా భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, కోలా బాబ్జి, పి.చిట్టి రాజు, పి. చిట్టి బాబు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనాతవరంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ సతీష్

కార్టూ'నిజం'



ఎవరికిచ్చినా... తరువాత ఆత్మహత్యలు చేసుకునేది మనమేరా...!!

ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

ప్రజాశక్తి- రాజోలు:

అంతర్వేది పురవీధుల్లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. తూర్పు, పశ్చిమ, కష్ణా జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా లక్షలాది మంది యాత్రికులు తరలివచ్చి రథోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి సోదరి అశ్వరూఢాంబిక (గుర్రాలక్కమ్మ)కు చీర, సారె లాంఛనప్రాయంగా తీసుకువెళ్లారు. రథానికి బ్యాటరీతో కూడిన జాకీ ఏర్పాటు చేయడంతో గుర్రాలక్కమ్మ గుడి మలుపులో సునాయాసంగా రథం ముందుకు కదిలింది. ముందుగా ఆలయ ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్, ఛైర్మన్ మొగల్తూరు రాజా కలిదిండి కుమారరామగోపాల రాజాబహద్దూర్ రథానికి తొలిపూజ చేశారు. అనంతరం కొబ్బరికాయ, గుమ్మడికాయ కొట్టి రథాన్ని ప్రారంభించారు. రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు, కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం ఆర్‌డిఒ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం వేద పండితులు శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఉత్సవ మూర్తులను రథంపై కొలువు దీర్చి ఊరేగింపుగా గుర్రాలక్కమ్మ గుడికి తీసుకువచ్చారు. రాజావారి వీధి నుంచి ప్రారంభమైన రథయాత్ర పల్లపు వీధిలోని 16 స్తంభాల మండపానికి చేరుకోవడానికి సుమారు నాలుగు గంటలు పట్టింది. భక్తులు రథానికి అరటి గెలలు, గుమ్మడికాయలు, వరి కంకులు కట్టారు. భీష్మఏకాదశిని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జంగమ దేవరులు పూరించిన శంఖాల ధ్వనితో సాగర సంగమ తీర ప్రాంతం మార్మోగింది.

రథోత్సవానికి 58 వసంతాలు పూర్తి

లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా భీష్మ ఏకాదశిని పురస్కరిoచుకుని నిర్వహించే రథోత్సవానికి 58 వసంతాలు పూర్తయ్యాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవంలో అధికార యంత్రాంగం అత్యుత్సాహం చూపించి సామాన్య యాత్రికులకు రథం తాడు లాగి నమస్కారం పెట్టుకునే అవకాశం కల్పించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు

రథోత్సవంలో పాల్గొన్న యాత్రికులు

అక్షింతల కోసం యాత్రికుల ఎదురుచూపులు

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం అనంతరం తలంబ్రాలు బియ్యం కోసం యాత్రికులు బారులు తీరారు. క్యూలైన్‌లో స్వామివారి దర్శనంకోసం వెళుతున్న యాత్రికులకు దర్శనం అనంతరం అక్షింతలు పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించారు. అయితే అక్షింతలు కల్యాణ ఘడియల సమయంలో పంపిణీ చేస్తారని, కల్యాణం అనంతరం యాత్రికులు మండపం ప్రదేశానికి దూసుకొచ్చారు. దీంతో యాత్రి కులకు మైక్ ద్వారా ప్రచారం అధికారులు ఉదయం సుప్రభాత సేవతో మొదలయ్యే దర్శన క్యూలైన్లలో కల్యాణోత్సవ అనంతర తలంబ్రాల అక్షింతలు పంపిణీచేశారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతలుగా ఎదగాలని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎల్.రాణి, ఉపాధ్యాయులకు జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు పలు సూచనలు, సలహాల ఇచ్చారు మధ్యాహ్నం భోజన పథకాన్ని కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

కోటిపల్లిలో శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

మహాశివరాత్రి ఉత్సవాలకు ప్రసిద్ధిగాంచిన కోటిపల్లి శ్రీ చాయ సోమేశ్వర స్వామిఆలయంలో మార్చి 8న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలపై రామచంద్రపురం ఆర్‌డిఒ సుధాసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. ప్రతి ఏటా ఉత్సవాలకు లక్ష మందికి పైగా భక్తులు ఇక్కడ గల గౌతమి గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరిస్తారని అన్నారు. భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే ఆదాయం ఖర్చులు పైన ఆర్‌డిఒకు వివరాలు ఇవ్వాలని సూచించారు. గత ఏడాది ఖర్చులు ఇప్పటివరకు చెల్లించలేదని ఎంపీ దృష్టికి పలువురు అధికారులు తీసుకువచ్చారు. దీనిపై ఆయన జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. పారిశు ధ్యం మంచినీటిపై రవాణా సౌకర్యాలపై వివిధ శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యలను సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ శ్రీదేవి, గ్రామ సర్పంచ్ పెమ్మాడి బేబీ, ఎంపిపి పంపన నాగమణి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ సుధాసాగర్. ఎంపీ బోస్

పేదలకు అండగా ప్రభుత్వం : డిఆర్‌ఒ

ప్రజాశక్తి-అమలాపురం

పేద తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారి వివాహాలను జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ షాదీ తోఫా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తూ అండగా నిలుస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సిఎం జగన్ ఐదో విడత నిధులను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వధువుల తల్లుల ఖాతాకు వర్చువల్ విధానంలో జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ నుంచి డిఆర్‌ఒ వర్చువల్ విధానంలో పాల్గొన్న అనంతరం వధూవరులను ఉద్దేశించి మాట్లాడుతూ పథకం ప్రారంభమైనప్పటి నుంచి క్రమం తప్పకుండా నిధులు జమ చేయడం జరుగుతోందన్నారు. గత ఏడాది అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనార్టీలు, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు ద్వారా, మైనార్టీ వర్గాల ఆడ పిల్లలకు వైఎస్‌ఆర్ షాదీ తోఫా ద్వారా సిఎం జగన్ ఆర్థిక సాయం అందించడం జరుగుతోందన్నారు. పిల్లలు పెద్ద చదువులు చదవాలన్న తపనతో ఈ పథకానికి పదో తరగతి ఉత్తీర్ణత, వధువుకు కనీస వయోపరిమితి 18 ఏళ్లు, వరునికి 21 ఏళ్లగా నిర్దేశించారన్నారు. చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15 ఏళ్ల వయసు వస్తుందని ప్రభుత్వం 1వ తరగతి నుంచి ఏటా అందిస్తున్న రూ. 15,000 జగనన్న అమ్మఒడి సాయం ఇంటర్ వరకు ఇస్తోందన్నారు. ఈ సాయంతో 17 ఏళ్ల వయస్సు వచ్చేసరికి వారి ఇంటర్ చదువు కూడా పూర్తవుతుందన్నారు. జగనన్న విద్యా దీవెన ద్వారా పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ.20 వేల వరకు ఆర్థిక సాయం కూడా అందిస్తుండ డంతో పాటు కళ్యాణమస్తు, షాదీ తోఫా ప్రోత్సాహకాలు కూడా ఉండడంతో పిల్లలు గ్రాడ్యుయేషన్లో చేరుతూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. చదువులు పూర్తి చేయడంతో పాటుగా బాల్య వివాహాలు నివారణకు అడ్డుకట్ట పడుతోందన్నారు. ఈ పథకం ప్రారంభిం చినప్పటి నుంచి ఏటా త్రైమాసికం పూర్తయిన వెంటనే నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. డిఆర్‌డిఎ పీడీ శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదో విడతలో ఎస్‌సిలు 217 మంది వధువులు వివాహాలు నిర్వ హించుకుని ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున, ఎస్‌సి కులాంతర వివాహాలు 17 మంది వధువులు నిర్వహించుకుని ఒక్కొక్కరికి రూ.లక్ష 20వేలు చొప్పున, ఎస్‌టి సామాజిక వర్గానికి చెందిన ఒక వధువుకు రూ.లక్ష, బిసి సామాజిక వర్గానికి చెంది వివాహాలు నిర్వహించుకున్న 230 మంది వధువులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున, బిసి కులాంతర వివాహాలు నిర్వహించు కున్న పదిమంది వధువులకు ఒక్కొక్కరికి రూ.75 వేల చొప్పున మైనారిటీ సామా జిక వర్గానికి చెందిన అయిదు మంది వధువులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున, విభిన్న ప్రతిభావంతు లైన వికలాంగులు ఏడు మంది వధువులకు ఒక్కొక్కరికీ రూ.లక్షా 50 వేల చొప్పున, భవన నిర్మాణ కార్మికులు ఐదు మంది వధువులకు ఒక్కొక్కరికీ రూ.40 వేల చొప్పున వెరసి 492 మంది వధువులకు రూ.3 కోట్ల 80 లక్షల 35 వేల మేర లబ్ధి పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి ఇ.జ్యోతిలక్ష్మీ దేవి, ఎపి డిఎంఎం.జిలాని, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, ప్రజా ప్రతినిధులు నూతన వధూవరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి వినతి

ప్రజాశక్తి-అమలాపురం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర మంత్రి విశ్వరూప్

రాష్ట్రంలో జాతీయ రహదారులు రోడ్ల అభివృద్ధి, మరమ్మతులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. మంగళ వారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారులు, రోడ్ల స్థితిగతులపై ఇద్దరూ చర్చించారు. మంత్రి విశ్వరూప్ కోనసీమ ప్రాంత అభివృద్ధిలో భాగంగా పలు రోడ్లకు నిధులు కేటాయించాలని కోరినట్లు స్థానిక మంత్రి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నా రు.

జీవన శైలిలో మార్పులతో గుండె జబ్బులు

ప్రజాశక్తి-అమలాపురం

నేటి ఆధునిక కాలంలో జీవన శైలిలో మార్పు వల్ల ముఖ్యంగా యువకులకు ఎక్కువగా గుండె జబ్బులు వస్తున్నాయని అంతర్జాతీయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ జి.అభిషేక్ రవివర్మ అన్నారు. అమలాపురం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో మంగళవారం జరిగిన" గుండె జబ్బులు - అవగాహన-తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే అంశంపై జరిగిన ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్ అభిషేక్ రవివర్మ ముఖ్య వక్తగా విచ్చేసి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా అమలాపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. డాక్టర్ జి అభిషేక రవి వర్మ, డాక్టర్ ఎన్. విజయ్ కుమార్ లను సినీ ఆర్టిస్ట్ గుర్రం రామకష్ణారావు, అంతర్జాతీయ వాకర్స్ ఏరియా కోఆర్డినేటర్ తేతల సత్యనారాయణరెడ్డి సంస్థ తరఫున సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కోడి పందేలు ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -మామిడికుదురు

మండలంలోని ఆదుర్రులో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురుని అరెస్ట్ చేసి నట్లు నగరం ఎస్ఐ పి.సురేష్ మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి 2 కోళ్ళ, 2 కత్తులు, రూ.1750నగదు స్వాధీనం చేసుకున్నా మన్నారు.నిందితులను కోర్టు లో హాజరు పరుస్తామన్నారు.

ప్రమాదానికి గురైన బస్సు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఒడిశా రాష్ట్రం నబరంపూర్ నుంచి విజయవాడకు వెళుతున్న ఆర్‌టిసి బస్సు నల్లజర్ల చెక్ పోస్ట్ వద్ద మంగళవారం తెల్లవారుజామున అదుపుతప్పి విద్యుత స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. తెల్లవారుజామున 5:15 గంటల సమయంలో అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభం, ఇతర ప్రైవేట్ ఎలక్ట్రికల్ బోర్డులను ధ్వంసం చేసుకుంటూ మరో మోటార్ బైక్‌ను ఢీకొంది. విద్యుత్తు స్తంభం విరిగిపోవడంతో వైర్లు తెగి బస్సుపై పడ్డాయి. బస్సు రన్నింగ్‌లో ఉన్నందున వెంటనే వైర్లు కింద పడిపోవడంతో ప్రమాదం తప్పింది అప్పటికి బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ మహంతి తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఇటీవల రుడా ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్‌కు సంబంధించి చెక్ పోస్ట్ నుంచి డివైడర్‌ను నిర్మిస్తున్నారు. రోడ్డును వెడల్పు చేయకుండా డివైడర్ పనులు చేపట్టడంతో ఇరుకుగా మారింది. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 17న సామర్లకోట పోలీసులు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో దొరికిపోయిన ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా న్యాయమూర్తి విధించారు. కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వేమగిరి లోవరాజుకి రెండు రోజులు జైలుశిక్ష, కాకినాడకు చెందిన భూసా శ్రీనుకు రూ.10 వేలు జరిమానా కాకినాడ ఐదవ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పునిచ్చింది.

ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

దగ్ధమైన చర్చి పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని వద్దిపర్రు వద్ద రోడ్డు చెంతనే ఉన్న. చర్చిని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి నిప్పు పె ట్టడంత అగ్నికి ఆహుతైన విషయం విదితమే. ఈ చర్చిని నియోజకవర్గ ఎంఎల్ఎ. చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం సాయంత్రం. పరిశీలించారు. ప్రమాదం ఎలా సంభవించింది అని ఎస్ఐ శ్రీనివాసుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునర్వతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు . చర్చిని. నిర్మించేందుకు రూ.50 వేల చర్చి పాస్టర్ కు అందజేశారు . అలాగే మాజీ ఎంఎల్ఎ మరియు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు దగ్ధం అయిన చర్చిని పరిశీలించారు

క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ పరిశీలన

చర్చి దగ్ధంపై దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం అమలాపురం నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చి వేలిముద్రలను ఆధారాలను సేకరించారు . అలాగే ఎస్ఐ ఎస్.శ్రీనివాసు సంఘటన స్థలాన్ని పరిశీలించి చర్చి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారి వేలిముద్రలను సేకరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -మామిడికుదురు

జిల్లాలో ముస్లిం శ్మశాన వాటికలను రూ.23లక్షలతో అభివృద్ధి చేస్సున్నట్లు జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. మామిడికుదురు లో రూ.5లక్షలతో చేపట్టనున్నట్లు ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటికల ఆధునికీకరణకు ఎంపీ చింతా అనురాధ రూ.23లక్షలు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌసమొహిద్దీన్, వైస్ ఛైర్మన్ సజ్జాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగ జనార్ధన స్వామి రథోత్సవం

ప్రజాశక్తి-మండపేట

శ్రీదేవి భూదేవి సమేత భోగ జనార్ధన స్వామి వారి రథోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. కెపి రోడ్ రథం గుడి నుంచి కలవపువ్వు సెంటర్ వరకు రథోత్సవం కొనసాగింది. భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన స్వామి వారి రథోత్సవం తిలకించేందుకు పట్టణం నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చారు.

తొలుత మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసిపి యువనేత తోట పధ్వీరాజ్ లు కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా హాజరై స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు. తెల్లవారు జామున స్వామి వారి కళ్యాణోత్సవం కనులు పండువగా జరిగింది. జనార్దన స్వామి ఆలయ ధర్మకర్తలమండలి చైర్మన్ సదపతి జయబాబు, సభ్యులు టి. పుల్లేశ్వరరావు, పలువురు పట్టణ ప్రముఖులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

జగనన్న సురక్షతో పేదల ఆరోగ్య పరిరక్షణ

ప్రజాశక్తి-రామచంద్రపరం

పేదల ఆరోగ్య పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం జగనన్న ఆరోగ్య సురక్ష అని దానిని సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆయన కె.గంగవరం మండలం లోని అద్దంపల్లి స్కూల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.ార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ఎటువంటి ఆరోగ్య పథకాలు పేదలకు అందలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో జగనన్న ఆరోగ్య సురక్ష యోజన పథకం, గోరుముద్ద, అమ్మఒడి, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, మరెన్నో ఉచిత పథకాలు పేదల అందరికి అందేలా సిఎం జగన్ చర్యలు తీసుకున్నారని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి లక్ష్మి వెంకటరమణ, ఎంపిపి పంపన నాగమణి, జెడ్‌పిటిసి సభ్యురాలు ఒబులునేని వరలక్ష్మి, వైస్ ఎంపిపి దూడల నాగేశ్వరావు, చింతపల్లి వాసు , సతీష్ కుమార్, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని ఎంపీ బోస్ ప్రారంభించారు.

పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-మండపేట

6వ వార్డులో పారిశుధ్య కార్మికునికి సూచనలు చేస్తున్న మండపేట కమిషనర్ రాము

పట్టణ పరిధిలోని పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మంగళవారం పరిశీలించారు. స్థానిక 24వ వార్డులోని డంపింగ్ యార్డ్ వద్ద చెత్త రోడ్డు మీదకు వస్తుందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, వాహనదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుకు ఆయన స్పందించారు. ఆయన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా స్థానిక 6వ వార్డులోని స్టేట్ బ్యాంకు వీధిలో డంపర్ బిన్స్ తొలగించాలని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో పరిసర ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేని చోట బిన్స్ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్యకు ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. డ్రెయిన్లలో చెత్త వేయకుండా ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను అందించాలన్నారు. పారిశుధ్య కార్మికులు యూనిఫామ్, చేతి గ్లౌలు, ఈల, మాస్క్ తప్పనిసరిగా వాడాలన్నారు.


స్వామి వారి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కన్నుల పండువగా భీమేశ్వరస్వామి కల్యాణం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పంచారామ క్షేత్రం స్వామి కళ్యాణం మహోత్సవాలు మంగళవారం రాత్రి కన్నుల పండువుగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా వేద పండితులు భీమేశ్వర స్వామి, శ్రీ మాణిక్యమ్మ అమ్మవారి కళ్యాణం జరిపించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా హాజరయ్యారు.. తిరుపతి తిరుమల దేవస్థానం పంపించిన పట్టు వస్త్రాలు ముత్యాలతో స్వామివారిని అలంకరించారు. యాత్రికులు పెద్ద ఎత్తున కళ్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ ఇఒతారకేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

504 కేజీల లడ్డూ బహూకరణ

స్వామివారి కల్యాణోత్సవం పురస్కరించుకొని ద్రాక్షారామానికి చెందిన కంచర్ల చక్రి స్వీట్ స్టాల్ యజమాని స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకుని 504 కేజీల'లడ్డును బహూకరించారు. కల్యాణోత్సవాలకు ప్రతి ఏడాది తాము స్వామి వారికి లడ్డూలను బహూకరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

504 కేజీల లడ్డు

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యంత్రాంగం

హైదరాబాద్‌లో ఈ నెల 18, 19 తేదీలో జరిగన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా వీరిని మంగళవారం పలువురు అభినందించారు.

మండపేట హైదరాబాద్‌లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, టైక్వాండో కుంగ్ ఫూ పోటీల్లో మండపేట మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి రెడ్డి మనస్వి గర్ల్స్ సీనియర్ టైక్వాండో కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి మెడల్స్ అందుకున్నట్లు మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు మంగళవారం తెలిపారు. మనస్వి గతంలో సామర్లకోటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే టైక్వాండో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించరన్నారు. మనస్విని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.**మామిడికుదురు** హైదరాబాద్‌లో జరిగిన కుంగ్ ఫూ, తైక్వాండో పోటీల రుద్రమదేవి మెగా కప్-2024లో నగరం సాయి దీప్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుబ్బల మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు బిక్కిన రేష్మా, దొండపాటి మెల్విన్ పాల్, ఇల్లూరి ప్రతీక్, శీలం కార్తిక్ వెంకట సాహి కరాటే పోట్లీలో సత్తాచాటారన్నారు. కరాటే మాస్టారు మట్టా శ్రీను శిక్షణలో రాణించిన విద్యార్థులను, వారిని అన్ని విధాలా ప్రోత్సాహిస్తున్న పాఠశాల సిబ్బంది ని దీప్తి విద్యా సంస్థల అధినేత డివివి.సత్యనారాయణ తదితరులు అభినందించారు.

స్థానికులకే టిడిపి టిక్కెట్ కేటాయించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

రానున్న ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా స్థానికులకే టిక్కెట్ కేటాయించాలని నియోజకవర్గ ఎస్‌సి సెల్ కమిటీ సమావేశం తీర్మానించింది. మంగళవారం నగరం లోనియోజకవర్గ ఉపాధ్యక్షులు జాలెం సుబ్బారావు అధ్యక్షతనసమావేశం జరిగింది.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టిడిపికి కంచుకోటగా ఉన్న పి. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశంఅ పార్టీ అభ్యర్థిగా స్థానికులకే అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గం అధ్యక్షులుగా ఉన్న గుమ్మడి వెంకటేశ్వరరావు పనితీరు పట్ల పార్టీ శ్రేణులు అసంతప్తితో ఉన్నారని అన్నారు తక్షణమే అతనిని పదవి నుంచి తొలగించి కష్టపడి పని చేసే వారికి కల్పించాలని కోరారు. గత నాలుగు దశాబ్దాలుగా టిడిపిలో సీనియర్ నాయకులుగా ఉన్న జాలెం సుబ్బారావు పి.గన్నవరం నియోజకవర్గ ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులుగా ఉన్నారని ఆయనకి అధ్యక్ష పదవికి కేటాయించాలని కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈకార్యక్రమంలో నేదురి వీర్రాజు, మండలాల ఎస్‌సి సెల్ అధ్యక్షులు బొంతు ఏడుకొండలు, ఉంద్రాజవరపు ప్రభుదాస్, మోర్తా సత్తిబాబు, తోత్తరమూడి సర్పంచ్ వారా లక్ష్మీ నరసింహ రామ్, ఆదుర్రు సర్పంచ్ బళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


విరాళం అందజేసిన సతీష్ దంపతులు

బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.1.20 లక్షల విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

చింతలూరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుష్పాలంకరణ, అర్చన, తోమాల సేవ నిమిత్తం అయ్యే ఖర్చు సుమారు రూ.1,20,000 అంచనా మొత్తాన్ని పినపళ్ళ పరిధిలోని వెంకటసాయి రైసుమిల్లు మేనేజింగ్ పార్టనర్ వట్టికూటి సతీష్ బాబు దంపతులు మంగళవారం విరాళంగా అందించారు. అలాగే ఏడాది పొడవునా ఈ ఆలయంలో ప్రతి శనివారం, ముఖ్య పర్వదినాల్లో ఉపయోగించే కండువా మాలతో పాటుగా స్వామి, అమ్మవార్లకు వేసే పూలదండలు ఈ దంపతులే ప్రతిఏటా సుమారు రూ.50వేల అందజేస్తున్నారు.

పాశర్లపూడి లంకలో మాట్లాడుతున్న విప్పర్తి

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రజాసంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని పి పి.గన్నవరం ఇన్‌ఛార్జి విప్పర్తి వేణు గోపాలరావు అన్నారు. పాశర్లపూడి లంకలో మంగళవారం ఆయ న పలువురు నాయకులను మంగ ళ వారం కలిశారు. స్థానికులతో ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్న తికి కృషి చేస్తున్న సిఎం జగన్‌కు అండగా నిలవాల ని కోరారు. ఆయనవెంట కొమ్ముల రాము, జక్కం పూడి వాసు, ముత్యాల నర్సింహరావు తదితరులు ఉన్నారు.

ఏడిదలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అన్నారు. గ్రామంలో లోవోల్టేజ్ తదితర సమస్యల పరిష్కారంలో భాగంగా విద్యుత్ పనులకు మంగళవారం ఆయన శ్రీకారం చుట్టారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సహకారంతో సుమారుగా 60 విద్యుత్ స్తంభాలతో గ్రామంలో విద్యుత్ పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల సుధాకర్, ఎంపిటిసి సభ్యులు పట్నాల నాగబాబు, తాతపూడి ఉషా రాజేష్, ముగ్గళ్ల పార్థసారథి, దేవస్థానం చైర్మన్ బేత వెంకటేశ్వరావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021; I.A. 665/2021
Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Petitioner
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Respondent
To,
Kanneganti (Konneganti) Indira,
W/o. Durganand, Hindu
Aged 60 Years, House Wife,
resident of D.No. 16-23-65/2,
Road No. 2, Pallamraju Nagar,
Kakinada, Kakinada JCJC.
పై నెంబరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments,
Kamaladevi St., Gandhi Nagar,
KAKINADA. Cell : 98486 54030
Kakinada.
Dt: 20-2-2024

CHANGE OF NAME
I Undersigned KOVIRI BANGARIAH (Old Name) S/o K.Ammorayya, D.No. 48-4-40, surada vari street, municipal school, golila peta, Kakinada (Urban), East Godavari, Andhra Pradesh-533002. Have changing my name from KOVIRI BANGARIAH (Old Name) to **KOVIRI BANGARAYYA** (New Name) henceforth I am being called as **KOVIRI BANGARAYYA** (New Name) for all Purposes.

In the Court of the Senior Civil Judge at Kakinada
E.P. No. 2/2023 in
O.S. No. 186/2014
Between:
Karri Lakshmi Narayana Reddy ...DHr
AND
Nalla Ramesh ...JDr
To:
Nalla Ramesh, S/o. Ambedkar, R/o. D.No. 54-4-D1, Vogipolamma gari Street, Near Small Market, Jagannadhapuram, Kakinada Town and Mandal.
పై నెంబరు అమలు గ్రంధములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండగా తప్పించుకొని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-2-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డా॥ మేడపాటి ధర్మారెడ్డి
అడ్వకేట్, ప్రతాప్‌నగర్, కాకినాడ
సెల్: 8099505050
సిహెచ్.ఎస్.ఆర్.కె.నాగేశ్వరరావు
అడ్వకేట్, అమలాపురం

నోటీసు
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 78/2023
Between:
Canara Bank, మండపేట బ్రాంచి, Rep. by its Manager. -వాది
AND
బలభద్రుని శ్రీనివాస్, S/o. నాగ సుబ్రహ్మణ్య సత్యం, డో.నెం. 28-2-19, వల్లూరివారి వీధి, మండపేట. -ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తము పై కోర్టులో **ది. 21-3-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది.** కావున ప్రతివాది పై తేదీన ఉదయం 10.30 ని॥లకు కోర్టుకు హాజరు కావలెను. లేనిచో ప్రతివాది పరోక్షమున తీర్మానము కాబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.
(By Order of the Court)
S.V.V.S.N.MURTHY
Advocate & Notary
ఆలమూరు Alamuru
ది.21-2-2024 Cell: 9490353522

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 497/2023, FDP 6/2022
FDIA 424/2022, O.S. 886/2014
Between:
బొంతుపల్లి @ బొద్దుపల్లి సత్య వసుంధర -పిటీషనర్
AND
1. బొంతు రమేష్‌బాబు, S/o. సూర్యనారాయణ, వయస్సు 52 సం॥లు, R/o. D.No. 2-256, వలసపాకల, వాకలపూడి శివారు, కాకినాడ మండలం, కాకినాడ జిల్లా.
2. లింగాల విజయదుర్గ, W/o. శ్రీనివాసరావు, వయస్సు 49 సం॥లు, ఫ్లాట్ నెం.8, 4వ ఫ్లోర్, సరోజిని టవర్స్, వీధి నెం. 21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
3. కిల్లంశెట్టి సాయి శైలజ, W/o. రవిప్రసాద్, ఫ్లాట్ నెం. జి4, చంద్రతేజ అపార్ట్‌మెంట్, వీధి నెం.21, CBM కాంపౌండ్, విశాఖపట్నం.
-1, 2, 3 రెస్పాండెంట్లు
పై గ్రంథంలో SBI, APSB క్వార్టర్స్ బ్రాంచ్, కాకినాడ నందు బొంతు సూర్యకాంతం గోల్డ్ లోన్ A/c. No. 62282408721 అకౌంట్ నందు కుదువబెట్టిన 27 గ్రాములు బంగారం ఆభరణములను, పై కోర్టు ఆర్డర్ ప్రకారం అడ్వకేట్ కమిషనర్ అయిన నేను సదరు 27 గ్రాములు బంగారు ఆభరణములను **ది. 02-3-2024వ తేదీన 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు యందు ఉదయం 11 గంటలకు** బహిరంగ వేలం జరుపుచున్నందున ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.
డి.వెంకట్రావు, అడ్వకేట్ కమిషనర్
రాజమండ్రి రాజమండ్రి
20-2-2024 సెల్: 9948258114

IN THE COURT OF THE HON'BLE IST ADDL.JUNIOR CIVIL JUDGE CUM XII ADDL METROPOLITIAN MAGISTRATE AT: RAJENDERNAGAR
O.S.No. 521 of 2021
Between:
Sri Kottapalli Trinaga Raju and another ...Plaintiffs
AND
Sri Pallacholla Ayyappa Naidu and others ...Defendants
To,
(1) Appana VSND Ganeshwara Rao S/o. Not known to the Plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Not Known, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-7)
(2) Aniki Kumar S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-8)
(3) Dorababu Rajolu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76, MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal, E.G.District-Pin-533 254.A.P.State. (D-9)
(4) Mangena shiva Sankar Prasad S/o. nor known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major, Occ: not Known to the plaintiff , Hno : 4-76 ,Mangena Varri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District- Pin-533 254. A.P.State. (D-10)
(5) P.shareen Babu S/o. not known to the plaintiff C/o Pallacholla Ayyappa Naidu,aged about: Major , Occ: not Known to the plaintiff ,Hno : 4-76,MangenaVarri Street, Lakkavaram (V),Malikipuram Mandal,E.G.District-Pin-533 254.A.P.State. (D-11)
Please take notice that the Plaintiffs has filed the above suit for Declaration and cancellation of sale deeds and Recovery of Possession , hence hon'ble court was order to appear before the court and the matter is posted to **01-03-2024 at 10:30am** for your appearance the above said court in person or by an Advocate duly instructed. If you fail to appear before the above said court the matter will be heard and determined in accordance with law.
(BY ORDER OF THE COURT)
V.UMAPATHI SARMA,
B.NARASIMULU
ADVOCATES,
HNo: 10-3-311/4. CASTLEHILLS, ROAD NO:2,VIJAYANAGAR COLONY,HYDERABAD.
CELLNO: 9849765318

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. 694/2021
Between:
CHIRLA VIJAYA BHAVANI REDDY ...Plaintiff
and
KANNEGANTI (KONNEGANTI) INDIRA ...Defendants
To,
Kanneganti (Konneganti) Indira,
W/o. Durganand, Hindu
Aged 60 Years, House Wife,
resident of D.No. 16-23-65/2,
Road No. 2, Pallamraju Nagar,
Kakinada, Kakinada JCJC.
పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు మీకు నోటీసు ఈ ప్రకటన పూర్వకంగా తెలియచేయడమైనది. మీరు **ది. 13-03-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
|| By Court Order ||
VASUDHA SRINIVASU B.Sc., B.L.
ADVOCATE
Flat - 4, Bharani Apartments,
Kamaladevi St., Gandhi Nagar,
KAKINADA. Cell : 98486 54030
Kakinada.
Dt: 20-2-2024

మహారాజశ్రీ చైర్మన్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిం ట్రిబ్యునల్-కమ్-మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం-సూర్యాపేట
O.P. No: 176 of 2019
Between:
1. రింగు ఆర్యా తండ్రి: యాదగిరి(లేట్) వయస్సు: 11సం॥లు (మైనర్ కాబట్టి నాయనమ్మ రింగు బక్కమ్మ సంరక్షకురాలు)
2. రింగు బక్కమ్మ భర్త: ముత్తయ్య(లేట్) వయస్సు: 66 సం॥లు .....వాదులు
మరియు
1. A.అంజమ్మ W/o వెంకటరావు
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు
టు:
1. A.అంజమ్మ W/o వెంకటరావు వయస్సు: మేజర్, వృత్తి: బిజినెస్ R/o జెగురుపాడు, మండలం:కడియం, జిల్లా: తూర్పుగోదావరి, A.P
2. కుకునూరి సోమరాజు S/o వెంకటరావు, వయస్సు: 56 సం॥లు, వృత్తి: డ్రైవర్ R/o ధవళేశ్వరం, రాజమండ్రి పట్టణం, తూర్పుగోదావరి జిల్లా. A.P
మీపై వాది పైన చూపబడిన కోర్టులో దావా వేసినారు. అట్టి దావాలో ఎన్నిసార్లు సమన్స్ పంపినను మీనుండి వాపస్ వచ్చినవి. కాబట్టి ఈ ప్రకటనను మీరు నోటీస్‌గా భావించగలరు. **పై దావా మీయొక్క హాజరు నిమిత్తము తేది: 05-03-2024 రోజున కలదు.** కావున మీరు స్వయంగా గానీ, మీ ఆర్డర్ పోందిన న్యాయవాది గారి ద్వారా గానీ పైకోర్టులో ఉదయం 10:30 ని॥లకు హాజరై జవాబు దాఖలు చేసుకొగలరు. లేనిచో పై దావా మీపరోక్షంగా తీర్మానించబడును.
//కోర్టు వారి అనుమతితో//
ఇట్లు
దపుకు మల్లయ్య MA, LLM,
ఆర్. శంకరయ్య BA LLB,
దపుకు వంశీ B.Tech. LLB (Honors),
అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్: 9948245650

గొల్లప్రోలు నగరపంచాయతి కార్యాలయం
ఆర్.ఓ.సి. నెం. 10/2024/ఎ1 తేది.20-02-2024
2వ ప్రకటన బహిరంగ వేలం నోటీసు
గెజిట్ నెం. 52/2024, ది. 08-02-2024వ తేదీ నందు ఆమోదించబడిన రేట్లు ప్రకారం గొల్లప్రోలు నగరపంచాయతీ వారు నిర్ణయించిన హద్దులలో 2024-2025 సంవత్సరమునకు డైలీ మార్కెట్టు రోడ్డు మార్జినుల యందు రుసుములు (ఆశీలు) వసూలు చేసుకొనుటకు రెండవ బహిరంగ వేలం ది. 28-02-2024వ తేదీ బుధవారం ఉదయం 11.00 గం॥లకు గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడును.
వేలం పాటలో పాల్గొనదలచిన వారు కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతీ వారి పేరున లక్ష రూపాయలు డి.డి లేదా నగదు రూపంలో డిపాజిట్ చేయవలెను మరియు రూ. 3,00,000/- మూడు లక్షల రూపాయలకు సాల్వెన్సీ సర్టిఫికెట్ సదరు ఆస్తి తాలూకు దస్తావేజులు, ఇ.సి., గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయంలో సమర్పించిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు అని తెలియపర్చడమైనది. ఇతర వివరములకు కార్యాలయ పని వేళలో సంబంధిత సిబ్బందిని సంప్రదించవలెను.
గమనిక: వేలం పాటలో మార్కెట్ హక్కులు పొందిన వారు తప్పనిసరిగా లీజు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించి కార్యాలయమునకు దాఖలు చేయవలెను. ఆవిధముగా చేయని యెడల లీజు రద్దు చేయబడునని తెలియపర్చడమైనది.
సం/- **శ్రీ టి.రవికుమార్**
కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయతి